RTC HOUSE

# ఆర్టీసీ ప్రస్థానం

ఫిబ్రవరి - మార్చి 2020

ఆర్టీసీ సమాచార మాస పత్రిక

సంపుటి : 3 సంచిక : 10 సందర్శించండి : www.facebook.com/apsrtc. www.twitter.com/apsrtc www.apsrtc.ap.gov.in




రాష్ట్ర స్థాయి ఇంధన పొదుపు మరియు రోడ్డు భద్రత అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖా మంత్రి శ్రీ పేర్ని వెంకటరామయ్య (నాని)




చలో యాప్ ను ఆవిష్కరించిన సంస్థ ఎం.డి. శ్రీ మాదిరెడ్డి ప్రతాప్, ఐ.పి.ఎస్.




ఢిల్లీలో జరిగిన ఎ.ఎస్.ఆర్.టి.యు జాతీయ స్థాయి అవార్డుల్లో ఐ.టి. ఇన్ డిజిటలైజేషన్ లో ఎక్సలెన్స్ అవార్డు, రూ.10 లక్షల నగదు బహుమతి పొందిన ఎ.పి.ఎస్.ఆర్.టి.సి



# మీతో మేము

ఫిబ్రవరి - మార్చి 2020 సంచిక

జనవరి 1, 2020 నుండి మనమంతా ప్రభుత్వ ఉద్యోగులుగా మారాము. జనవరి 2020 నెల జీతాలు ప్రభుత్వం ద్వారా మనకు అందినవి. తద్వారా ఆర్టీసీకి ఆర్థిక వెసులుబాటు కొంతమేర కలిగింది.

ప్రజలు మరియు ప్రభుత్వం మన సంస్థ మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి మనమందరం మరింత కృషి చేయవలసిన బాధ్యత ఉన్నది. ఆ దిశగా అందరూ శ్రమిస్తారని ఆశిస్తున్నాను. ఉద్యోగులకు సంబంధించిన సర్వీసు నియమాలు, ఇన్సూరెన్సు, వేతన సవరణ, కారుణ్య నియామకాలు మొదలగు అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉంచబడ్డాయి. ఈ విషయాలపై మంచి పరిష్కారాలను దశల వారీగా అందుకునే అవకాశం ఉన్నది.

– మీ **ఎ. కోటేశ్వరరావు,** ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఎ).

---



ఎ.ఎస్.ఆర్.టి.యు. జాతీయ స్థాయి అవార్డుల్లో 64 ఆర్టీసీలతో పోటీపడి మన ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ప్రథమ స్థానంలో నిలిచి ఐ.టి. ఇన్ డిజిటలైజేషన్‌లో ఎక్సలెన్స్ అవార్డు మరియు రూ.10 లక్షలు నగదు బహుమతి పొందడం చాలా సంతోషించదగిన విషయం. అదే విధంగా ఫిబ్రవరి 28న ఢిల్లీలో నిర్వహించిన స్మార్ట్ సిటీ ఎంపవరింగ్ ఇండియా అవార్డ్స్ – 2019 సంవత్సరానికి గాను "స్మార్ట్ మొబిలిటీ ప్రాజెక్ట్" విభాగంలో 10 ఆర్టీసీలతో పోటీపడి మన ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. "వెహికల్ ట్రాకింగ్ మరియు పాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టం" పోటీలో ప్రథమ స్థానంలో నిలిచి "బెస్ట్ స్మార్ట్ మొబిలిటీ ప్రాజెక్ట్" అవార్డుని కూడా కైవసం చేసుకున్నది. ఇందుకు కృషి చేసిన ప్రతి విభాగం అధికారుల్ని, సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ నగదు రహిత లావాదేవీల కోసం "ఛలో" స్మార్ట్ కార్డు మరియు ఇ-టిమ్స్‌ను అందుబాటులోకి తీసుకు రావడం జరిగింది. గౌరవ ఎం.డి. శ్రీ మాదిరెడ్డి ప్రతాప్, ఐ.పి.ఎస్. ఫిబ్రవరి 19న దీన్ని ప్రారంభించారు. విజయవాడ సిటీ బస్సులలో ప్రయాణించే వారు ఈ స్మార్ట్ కార్డు ద్వారా నగదు రహిత లావాదేవీలు చేసుకోవచ్చు. ఇ-టిమ్స్‌తో టికెట్ ఇచ్చుటకు ఎటువంటి నెట్ వర్క్ అవసరం లేదు మరియు సర్వరుతో అనుసంధానం అవసరం లేదు. దీని ద్వారా ప్రయాణికులకు చిల్లర సమస్య ఉండదు. త్వరలో అన్ని డిపోలలో ఈ స్మార్ట్ టిమ్స్ ప్రవేశపెట్టే విధంగా చర్యలు చేపట్టబడుతున్నవి.

– మీ **పి.కృష్ణమోహన్,** ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇ & ఐ.టి.)

---



జనవరి, ఫిబ్రవరి నెలలలో మన గౌరవ వి.సి. & ఎం.డి. గారు కాకినాడ, ఒంగోలు కావలి, నెల్లూరు, తిరుపతి డిపోలు పర్యటించి సంస్థ పరిపాలన విధానం, బస్టాండ్ గ్యారేజి,బస్సుల నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేయడం జరిగింది. ఓ సాధారణ ప్రయాణికుడిలా పల్లె వెలుగు బస్సులో ప్రయాణం చేయడం ద్వారా మన పనితీరుపై అవగాహన, ప్రయాణికుల ఇబ్బందులు ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం వారికి కలిగింది. ప్రయాణికులకు మరిన్ని ఉత్తమ సేవలు అందించాలని అక్కడి అధికారులకు ఎం.డి. గారు సూచనలు చేయడం కూడా జరిగింది.

ఇక యాక్సిడెంట్ రేటు 0.12 నుండి 0.06 కు గణనీయమైన తగ్గుదల నమోదుతో భద్రత విషయంలో ప్రయాణికులలో సంస్థ పట్ల మరింత నమ్మకాన్ని పెంచుకోవడం జరిగింది. ఇందుకు కారణమైన ప్రతి ఒక్క డ్రైవరుకు పేరుపేరునా అభినందనలు. డ్రైవర్లకు కలిగే ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని ఇకపై ప్రతి కొత్త పల్లె వెలుగు బస్సులో న్యూమాటిక్ డోర్లు, బిగ్ విజన్ మిర్రర్, పీపింగ్ విండోల ఏర్పాటుకు గౌరవ వి.సి. అండ్ ఎం.డి గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే సంస్థ ముఖ్య ఉద్దేశ్యం కాబట్టి ఆ దిశగా ఉద్యోగుల పనితీరు మెరుగుపడాలని ఆశిస్తున్నాను.

– మీ **కె.ఎస్. బ్రహ్మానందరెడ్డి,** ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఓ)



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి సంస్థ ఉద్యోగులు జనవరి నెల జీతాలు పొందడం సంతోషదాయకమైన విషయం. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి, మార్చి 2020 నెలల జీతానికి సరిపడా నిధులు సుమారు రూ.600 కోట్ల బడ్జెట్ కేటాయించడం మన సంస్థపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తున్నది.

– మీ **ఎన్. వి. రాఘవరెడ్డి,**
ఎఫ్.ఎ. & సి.ఎ.ఓ.

## విషయ సూచిక


- మీతో మేము ........................................................ 2
- డిసెంబరు 2019 వరకు సంస్థ స్థితి గతులు ...................... 3
- విజయనగరం డిపో సందర్శించిన సంస్థ ఎం.డి. శ్రీ మాదిరెడ్డి ప్రతాప్ ఐ.పి.ఎస్. ........................................................ 4
- ఆర్టీసీ హౌస్‌లో 71వ గణతంత్ర దినోత్సవ వేడుకలు .......... 5
- మచిలీపట్నం డిపో సందర్శించిన రవాణా శాఖా మంత్రి శ్రీ పేర్ని నాని ........................................................ 5
- ఏ.పి.ఎస్.ఆర్.టి.సి.ని సందర్శించిన కే.ఎస్.ఆర్.టి.సి. అధికారులు ........................................................ 5
- ఐ.టీ. ఇన్ డిజిటలైజేషన్‌లో ఏ.పి.ఎస్.ఆర్.టి.సి కి అవార్డు ........................................................ 6
- సిసిఎస్ కుటుంబనేస్తం ద్వారా చెక్కుల అందజేత ... 6
- రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాలు నిర్వహణ ........................................................ 7
- చిత్తూరు రోడ్డు ప్రమాదంలో మరణించిన అటెండర్ శ్రీ ప్రసాదు కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేత ........ 8
- గుంటూరు రీజియన్‌లో రోడ్డు భద్రతా వారోత్సవాలు ... 9
- నవ్వుకుందాం .................................... 9,12,15
- రిపబ్లిక్‌డే అవార్డుల దృశ్యమాలిక, రోడ్డు భద్రత, ఇంధన పొదుపు మాసోత్సవాల దృశ్యమాలిక ........... 10,11
- విలీనం తర్వాత ట్రెజరీ ద్వారా ప్రభుత్వ జీతాలు అందుకున్న సంస్థ ఉద్యోగులు ........................................ 12
- మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు ...................... 12
- ఏలూరు డిపోలో రోడ్డు భద్రతా వారోత్సవాలు .......... 13
- ప్రమాదాలు - విశ్లేషణ ................................. 14
- మాచర్ల డిపో మెకానిక్ కళా ప్రతిభ ..................... 14
- మన సిబ్బంది - వారి నిజాయితీ ....................... 15
- ప్రతిభ ........................................................15
- కాకినాడ ప్యాసింజర్ సర్వీసులో ప్రయాణించిన సంస్థ ఎం.డి. శ్రీ మాదిరెడ్డి ప్రతాప్ ఐ.పి.ఎస్. ................. 16
- మద్యం సేవించి విధులకు హాజరైన సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులు ................................................ 17
- ప్రయాణీకుల ఫిర్యాదులు - విశ్లేషణ .................... 17
- రీజనల్ సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ................................................ 18
- ఛలో యాప్ ఆవిష్కరణ దృశ్యమాలిక ................... 19
- రోడ్డు భద్రత, ఇంధన పొదుపు అవార్డుల దృశ్యమాలిక . 20


## ముఖ్యమైన సమాచారం

- ఆర్టీసీ కేంద్ర వైద్యశాల, విద్యాధరపురం హెల్ప్‌లైన్ నెంబరు 9494248897
- పిఎఫ్ సెక్రటరీ నెంబరు 9959224426
- ఎస్.ఆర్.బి.ఎస్./ఎస్.బి.టి. ఎంక్వయిరీ నెంబరు 9490312912
- సిసిఎస్ ఎంక్వయిరీ నెంబరు 7382924399
- సెంట్రల్ కంప్లైంట్ సెల్ నెంబరు 0866-2570005
- పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ ఎంక్వయిరీ నెంబర్లు 0866-2523926, 0866-2523928
- ఆన్‌డ్యూటీ కంట్రోలర్ నెంబరు 9959225467
- కార్గో ఎంక్వయిరీ నెంబరు 0866-2257006

## ఒక మంచిమాట



**నిరంతరం వెలిగే సూర్యుడ్ని చూసి చీకటి భయపడుతుంది. అలాగే నిరంతరం శ్రమించేవాడిని చూసి ఓటమి భయపడుతుంది.**

**- స్వామి వివేకానంద**

**లేఖలు** సంస్థ మాసపత్రిక 'ఆర్టీసీ ప్రస్థానం'కు సంబంధించి మీరు ఏమైనా లేఖలు, కవితలు, ఆర్టికల్స్ పంపించదలుచుకుంటే మీ పూర్తి అభిప్రాయాన్ని క్లుప్తంగా, సంక్షిప్తంగా తెలియజేస్తూ మీరు పనిచేసే కార్యాలయ వివరాలతో ఆర్టీసీ ప్రస్థానం చిరునామాకు పంపించగలరు.

**చిరునామా : ఎడిటర్, ఆర్టీసీ ప్రస్థానం, ఆర్టీసీహౌస్, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, విజయవాడ.**



## ఈ ఆర్థిక సంవత్సరంలో నవంబర్ 2019 వరకు సంస్థ స్థితిగతులు

| సంఖ్య | వివరము | డిసెంబరు -2018 వరకు (రూ.కోట్లలో) | డిసెంబరు -2019 వరకు (రూ.కోట్లలో) | వ్యత్యాసం (రూ.కోట్లలో) |
|---|---|---|---|---|
| 1. | నడిపిన కిలోమీటర్లు | 118.60 | 117.01 | -1058 |
| 2. | ఆర్జించిన ఆదాయము | 4554.48 | 4461.92 | -92.55 |
| 3. | ఖర్చులు | 5000.07 | 5269.99 | -26.99 |
| 4. | లాభ / నష్టాలు | -445.60 | -808.08 | -362.52 |
| 5. | డిసెంబర్ -2019 నెలకు | -25.18 | -104.19 | -79.01 |

# విజయనగరం డిపో సందర్శించిన సంస్థ ఎం.డి. శ్రీ మాదిరెడ్డి ప్రతాప్,ఐ.పి.ఎస్.,



సంస్థ ఎం.డి. శ్రీ మాదిరెడ్డి ప్రతాప్ ఐ.పి.ఎస్., జనవరి 28 న విజయనగరం డిపో సందర్శించారు. డిపోల నిర్వహణ, అభివృద్ధి, కార్మికుల సమస్యలు తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు వివిధ రీజియన్ల సమస్యలు తెలుసుకునేందుకు పర్యటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

దానిలో భాగంగా ఎన్.ఇ.సి. రీజియన్‌లోని పలు డిపోలను ఆయన తనిఖీ చేసారు. విజయనగరం డిపో చేరుకొని పలు విభాగాలు పరీక్షించారు. బస్టాండ్, డిపో, గ్యారేజి, జోనల్ వర్కుషాప్ లను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గ్యారేజీ ఆవరణలో మొక్కలు నాటారు. కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంకిత భావంతో డ్యూటీలు చేయాలన్నారు. ప్రయాణికులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, ముఖ్యంగా డ్రైవర్లు, కండక్టర్లు మర్యాదగా నడుచుకోవాల్లన్నారు. ప్రయాణికుల్ని గౌరవిస్తూ, వారు కోరిన చోట బస్సు ఆపి సహకరించాలన్నారు. ప్రయాణికులు ప్రైవేట్ బస్సులను ఆశ్రయించకుండా మన పని తీరుతో ఆకట్టుకోవాలన్నారు. ఉత్తమ సర్వీసు అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా మారిపోయామన్న భావనతో అలసత్వం ప్రదర్శించ రాదనీ, సంస్థ కోసం ఎప్పటిలాగానే మన శక్తి యుక్తుల్ని ధారపోసి భవిష్యత్తుకి బంగారు బాటలు వేయాలన్నారు. భావి తరాలకు ప్రజా రవాణా శాఖ ఆదర్శంగా నిలిచేలా మన పనితీరు ఉండాలని హితవు పలికారు. ఉద్యోగులకు అందవలసిన అన్ని ప్రయోజనాలు అందేలా చూస్తామన్నారు.

బస్టాండ్‌కి వచ్చే ప్రయాణికుడు అసంతృప్తి వ్యక్త పరచకుండా ప్లాట్‌ఫారమ్ నిర్వహణ పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా బస్సులు కూడా శుభ్రంగా ఉండాలని, ప్రయాణికులకు ఏ విధమైన సమస్యలు రాకుండా గ్యారేజి సిబ్బంది పని చేయాలన్నారు. డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా బస్సులు నడపాలని, ఇంధనం పొదుపు చేసి ఆర్థిక భారం తగ్గించాలన్నారు. ప్రయాణికులకు అవసరమైన రూట్లలో అధికారులు బస్సులు నడపాలని తద్వారా ఓ.ఆర్. పెంచి డిపోలను లాభాల బాట పట్టించాలన్నారు. యూనియన్లన్నీ ఉద్యోగ సంఘాలుగా మారబోతున్నాయని, అన్ని యూనియన్లు ప్రభుత్వం సూచనల మేరకు నడుచుకోవాల్సిన బాధ్యత ఉన్నదని తెలిపారు. 100 వోల్వో బస్సులను మంజూరు చేయమని ప్రభుత్వాన్ని కోరామని, ప్రస్తుతం 16 బస్సులను మంజూరు చేశారని, త్వరలోనే మిగతా బస్సులు మంజూరవుతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల ఆర్టీసీ బస్సులు ఉన్నాయని వీటితో పాటు అదనంగా కార్పొరేషన్, పట్టణాల్లో సిటీ సర్వీసులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికా రూపొందించనున్నట్లు ఎం.డి. తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సేవలందించడమే సంస్థ లక్ష్యమని ఆ దిశగా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాల్లోనూ డ్రైవింగ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని ఎం.డి. శ్రీ మాదిరెడ్డి ప్రతాప్ ఐ.పి.ఎస్. తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎం.డి. గారితో పాటు విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ సి.రవి కుమార్, రీజనల్ మేనేజర్ శ్రీ అప్పల రాజు, డిపో మేనేజర్, డిపో అధికారులు కార్మిక నేతలు, కార్మికులు పాల్గొన్నారు. అదేవిధంగా నెల్లూరు, కావలి, తిరుపతి డిపోలను సందర్శించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేసి సంస్థను ప్రగతిపథంలో నడిపించాలని తెలిపారు.



## ఆర్టీసీ హౌస్ లో 71 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. ప్రధాన కార్యాలయం ఆర్టీసీ హౌస్ లో 71 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) శ్రీ ఏ. కోటేశ్వరరావు ముందుగా మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉన్నతాధికారులు, ఆర్టీసీ హౌస్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతరం ఈ.డి. (అడ్మినిస్ట్రేషన్) శ్రీ కోటేశ్వరరావు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ గొప్పతనాన్ని వివరించారు. మన రాజ్యాంగం ప్రపంచంలో కెల్లా గొప్పదని, మన దేశం రిపబ్లిక్‌గా అవతరించి 71 సంవత్సరాలు కావస్తుందని ఈ కాలంలో ఎన్నో విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. అదే విధంగా ఆర్టీసీ కూడా అభివృద్ధి చెందడమే కాకుండా నిత్యం సుమారుగా 70 లక్షల మంది ప్రయాణికుల్ని వారి గమ్య స్థానాలకు చేర్చడంలో సిబ్బంది అలుపెరగక శ్రమిస్తున్నారన్నారు. ప్రభుత్వం మన కష్టాన్ని గుర్తించి ప్రజా రవాణా శాఖగా మార్చి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఉద్యోగులు విలీనం కాబడి ప్రభుత్వ ఉద్యోగులుగా మారడం శుభ పరిణామమన్నారు.

ప్రయాణికులు, ప్రభుత్వం మనల్ని ఆదరించడం వలన మనం ఈ రోజు ప్రభుత్వ ఉద్యోగులుగా మారడం జరిగిందని, అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేసి సంస్థను ఐకమత్యంతో ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. అన్ని విభాగాల సిబ్బంది క్రమశిక్షణతో పనిచేసి ప్రగతి పథంలో నడిపించడానికి కృషి చేయాలన్నారు. సంస్థ ఉద్యోగుల జీతాలు ప్రభుత్వం చెల్లించే బాధ్యత తీసుకోవడం వలన నష్టాలు తగ్గించి సంస్థ లాభాల్లోకి తీసుకొచ్చేలా మన పనితీరు మెరుగుపడాలన్నారు. సంస్థ ప్రగతికి ఈ రోజు వరకు సిబ్బంది ఏ విధంగా కష్ట పడ్డారో అదే విధంగా ఇక మీదట కూడా అదే బాధ్యతతో నడుచుకుని అటు ప్రభుత్వం మెచ్చుకునేలా, ఇటు ప్రయాణికులు మెప్పు పొందేలా అందరూ కష్టపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మచిలీపట్నం డిపో సందర్శించిన రవాణా శాఖా మంత్రి శ్రీ పేర్ని నాని



రాష్ట్ర రవాణా, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని), ఫిబ్రవరి 1న మచిలీపట్నం డిపో సందర్శించారు. ఆదాయానికి మించిన ఖర్చులు తగ్గించుకోవడం, ఒక కిలో మీటరుకు వినియోగించే డీజిల్ తగ్గించడానికి కృషి చేస్తే సంస్థ లాభాల బాట పడుతుందని శ్రీ నాని పేర్కొన్నారు. ప్రయాణికుల అభిరుచికి తగ్గట్టుగా సర్వీసులు ఏర్పాటు చేయాలని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అడ్మిన్ శ్రీ కే.ఎస్. బ్రహ్మానంద రెడ్డికి సూచించారు. అధికారులతో కలిసి బస్టాండ్, గ్యారేజీలను సందర్శించి పలు సూచనలు చేశారు. అనంతరం సంస్థ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. పరిపాలనా సంబంధిత విషయాలు, ప్రయాణికుల భద్రత, అదనపు బస్సు సర్వీసులను ఏయే ప్రాంతాలకు విస్తరించాలి తదితర విషయాలపై ఈ.డి. శ్రీ బ్రహ్మానందరెడ్డితో చర్చించి పలు సూచనలు చేశారు. ఆర్టీసీని నష్టాలు, అప్పుల నుండి బయటకి తీసుకొచ్చే ప్రయత్నం చేయడంతో పాటు, ప్రయాణికులకు మరింత చేరువ చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని, దీనికి ఉద్యోగులందరూ సహకరించి సంస్థ నష్టాలు తగ్గించేందుకు ఐకమత్యంతో కృషి చేయాలని వివరించారు. అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి సంస్థ అభివృద్ధికి దోహద పడాలన్నారు. ఈ సమావేశంలో ఈ.డి. తో పాటు,విజయవాడ రీజనల్ మేనేజర్ శ్రీ నాగేంద్ర ప్రసాద్, మచిలీపట్నం డిపో మేనేజర్ శ్రీ మూర్తి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. ని సందర్శించిన కే.ఎస్.ఆర్.టి.సి. అధికారులు



ఏ.పి.ఎస్.ఆర్.టి.సి.అవలంబిస్తున్న విధివిధానాలు, బస్సుల నిర్వహణ, ఉద్యోగుల డ్యూటీలు, షెడ్యూళ్ల వివరాలు,టిక్కెట్లకు సంబంధించి టిమ్ ల పనితీరు, ప్రయాణికుల సేవకై ఉపయోగిస్తున్న సాఫ్ట్‌వేర్, ట్రాకింగ్,కొరియర్ సిస్టమ్ తదితర అంశాల అధ్యయనం కోసం కే.ఎస్.ఆర్.టి.సి కి చెందిన ఉన్నతాధికారులు శ్రీ ఫక్రుద్దీన్, శ్రీ హెచ్.ఆర్.కమల్ కుమార్, శ్రీ ఏ.ఎన్. మంజునాథ్ ఫిబ్రవరి 6,7,8 తేదీలలో ఆర్టీసీ హౌస్‌ని సందర్శించారు. సంబంధిత విభాగపు ఉన్నతాధికారులతో చర్చించి సలహాలు, సూచనలు తీసుకున్నారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ సందర్శించి, నిర్వహణ తీరుపై ఆనందం వ్యక్తం చేశారు.

# ఐ.టీ. ఇన్ డిజిటలైజేషన్ లో ఏ.పి.ఎస్. ఆర్.టి.సి. కి అవార్డు




(ఏ.ఎస్.అర్.టి.యు) అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ అండర్ టేకింగ్స్ జాతీయ స్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఏ.ఎస్.అర్.టి.యు ఎక్సలెన్సు అవార్డు గాను దేశంలోని 64 ఆర్టీసీలు వివిధ కేటగిరీల్లో పోటీపడగా "ఐ టీ ఇన్ డిజిటలైజేషన్" విభాగములో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గానూ ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. ప్రధమ బహుమతి మరియు 10 లక్షల నగదు పురస్కారం గెలుచుకున్నది. 2020 జనవరి 31న న్యూఢిల్లీలో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమములో కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి వర్యులు శ్రీ విజయ్ కుమార్‌సింగ్ గారి చేతుల మీదుగా సంస్థ ఉన్నతాధికారులు శ్రీ ఎ.కోటేశ్వర రావు, ఈ.డీ(ఏ), శ్రీ వి.సుధాకర్, సి.ఇ (ఐటీ ) మరియు శ్రీ వై. శ్రీనివాస రావు డిప్యూటీ సి.ఇ (ఐటీ) సంయుక్తంగా ఈ అవార్డు అందుకున్నారు.

## సిసిఎస్ కుటుంబనేస్తం ద్వారా చెక్కుల అందజేత




సిసిఎస్ కుటుంబనేస్తం పథకం ద్వారా ఇటీవల మరణించిన రామచంద్రాపురం డిపో డ్రైవర్ శ్రీ జి.రవికుమార్ ఇ.600330, కుటుంబానికి మంజూరైన రూ.5లక్షల చెక్కును ఫిబ్రవరి 4న డిపో మేనేజర్, డ్రైవర్ శ్రీ రవికుమార్ సతీమణి శ్రీమతి జి.లక్ష్మీతులసికి సి.సి.ఎస్. సభ్యుల సమక్షంలో అందజేశారు.

సి.సి.ఎస్. కుటుంబ నేస్తం పథకం ద్వారా పిడుగురాళ్ళ డిపో కండక్టర్ శ్రీ ఎన్.ఎస్.నారాయణ కుటుంబానికి మంజూరైన రూ.5 లక్షల చెక్కును జనవరి 29 న సి.సి.ఎస్. సభ్యులు శ్రీ ప్రశాంత్, శ్రీ శ్రీనివాసరావు, శ్రీ అమీర్ శ్రీ రాజారాం, శ్రీ సుబ్రహ్మణ్యం సమక్షంలో ఆయన సతీమణికి అందజేశారు.



### ఈ ఆర్థిక సంవత్సరం డిసెంబర్ 2019 వరకు అత్యధిక లాభం/నష్టం లలో ఉన్న డిపోలు

| సం. | డిపో/రీజియన్ | లాభం(లక్షల్లో) | స్థానం | డిపో/రీజియన్ | నష్టం(లక్షల్లో) | స్థానం |
|---|---|---|---|---|---|---|
| 1 | కనిగిరి (ప్రకాశం) | 289.98 | 1 | విధ్యాధరపురం (కృష్ణా) | – 1689.06 | 1 |
| 2. | విజయవాడ(కృష్ణా) | 263.23 | 2 | గవర్నర్‌పేట–2 (కృష్ణా) | – 1660.03 | 2 |
| 3. | అమలాపురం(తూ.గో) | 25.48 | 3 | గుంటూరు–1 (గుంటూరు) | – 1632.29 | 3 |

### 2019 డిసెంబరులో అత్యధిక కె.ఎం.పి.ఎల్. సాధించిన టాప్ -5 రీజియన్లు/డిపోలు

| నెం. | రీజియన్ | కె.ఎం.పి.ఎల్ | నెం. | డిపో | కె.ఎం.పి.ఎల్ |
|---|---|---|---|---|---|
| 1 | నెల్లూరు | 5.70 | 1 | కందుకూరు | 5.93 |
| 2. | ప్రకాశం | 5.68 | 2. | నెల్లూరు–1 | 5.82 |
| 3. | పశ్చిమ గోదావరి | 5.36 | 3. | ఒంగోలు | 5.75 |
| 4. | తూర్పుగోదావరి | 5.32 | 4. | నెల్లూరు–2 | 5.74 |
| 5. | అనంతపురం | 5.29 | 5. | అద్దంకి | 5.72 |

# రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాలు నిర్వహణ

**విజయవాడలో..**

రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా పీ.ఎన్.బీ.ఎస్.లోని సెంట్రల్ డిస్పెన్సరీలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో జనవరి25న రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ గిడుగు వెంకటేశ్వరరావు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. విజయవాడ రీజనల్ మేనేజర్ శ్రీ జి.నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కృష్ణా రీజియన్‌కు సంబంధించి 86 మంది ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ.డి. శ్రీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రక్తదానం చేయడమంటే ప్రాణదానం చేయడమేనని, రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా అన్ని జోన్లలో రక్తదాన



కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం అవసరం ఎంతో ఉంటుందని అది గుర్తెరిగి సంస్థ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనడం అభినందించ దగ్గ విషయమన్నారు. అనంతరం ఈ.డి. శ్రీ వెంకటేశ్వరరావు, ఆర్.ఎం. శ్రీ జి.నాగేంద్రప్రసాద్, డిప్యూటీ సి.టి.ఎం. శ్రీ జాన్ సుకుమార్, విజయవాడ డిపో మేనేజర్ శ్రీ శివరాం, తదితర అధికారులు, సీనియర్ వైద్యాధికారి డాక్టర్ స్వర్ణకుమారి, డాక్టర్ అనిల్ కుమార్లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.మదన్ మోహన్, డిప్యూటీ సీ.టీ.ఎం. జి.సత్యనారాయణ, రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు సిబ్బంది, డిస్పెన్సరీ సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరులో..**

జనవరి 25న గుంటూరు ఎన్.టి.ఆర్.బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రీజనల్ మేనేజర్ శ్రీ ఎస్.టి.పి. రాఘవ కుమార్ ప్రారంభించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, తెనాలి వారి ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడింది. రీజియన్‌లోని అన్ని డిపోల నుండి సుమారు 140 మంది ఉద్యోగులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం ఆర్.ఎం. మాట్లాడుతూ అన్ని దానములకన్న రక్తదానం మిన్న అని ప్రమాదాల్లో గాయపడిన వారికి సరైన సమయంలో రక్తం ఇవ్వడం ద్వారా ఆ వ్యక్తికి రక్తదానం చేసిన వ్యక్తి ప్రాణదాత అవుతాడని, రక్తం అందించిన ఉద్యోగులందరూ ప్రాణదాతలేనని ఆయన పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో రెడ్‌క్రాస్‌సొసైటీ సిబ్బంది, డా॥భరత్, డిప్యూటీ సి.టి.ఎం. శ్రీ ఎన్.శ్రీనివాసరావు, డిప్యూటీ సి.ఎం.ఇ. శ్రీ శరత్‌బాబు డిస్పెన్సరీ వైద్యులు డా॥సి.హెచ్ విజయలక్ష్మి, గుంటూరు 1,2 డిపో మేనేజర్లు శ్రీ మల్లిఖార్జునరెడ్డి, శ్రీమతి షర్మిలా, ఆఫీసు సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

**ఏలూరు డిపోలో...**

అదేవిధంగా రోడ్డుభద్రతా వారోత్సవాల్లో భాగంగా ఏలూరులో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆర్.ఎం. శ్రీ వీరయ్యచౌదరి ప్రారంభించారు. అనుకోకుండా జరిగే ప్రమాదం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతారని, ఆ సమయంలో రక్తం అవసరమైనవారికి రక్తం అందించడం చాలా గొప్పవిషయం అని ఆయన పేర్కొన్నారు. సంస్థ ఉద్యోగులు ఉత్సాహంగా రక్తదానంలో పాల్గొనడం అభినందించదగ్గ విషయం అని, రీజియన్ పరిధిలో అన్ని డిపోల నుండి 100కు పైగా ఉద్యోగులు పాల్గొన్నారని ఆయన వివరించారు. అనంతరం ఆయన రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్పెన్సరీ వైద్యులు, ఆఫీసు సిబ్బంది, పి.ఆర్. సెల్ ఇన్‌ఛార్జి శ్రీ నరసింహులు, డిప్యూటీ సి.ఎం.ఇ. శ్రీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రీజియన్లలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం ద్వారా ఉద్యోగుల్లో చైతన్యం రావడమే కాకుండా ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేయడం అభినందించదగ్గ విషయమని అధికారులు పేర్కొన్నారు. రోడ్డు భద్రతావారోత్సవాలు నిర్వహించడం ద్వారా ఉద్యోగుల్లో ప్రమాదాలపై అవగాహన ఏర్పరచడమే కాకుండా వారిలో మానవతాదృక్పధాన్ని పెంపొందించడంలో సంస్థ సఫలీకృతమైనది.



## చిత్తూరు రోడ్డు ప్రమాదంలో మరణించిన అటెండర్ శ్రీ ప్రసాదు కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేత



చిత్తూరు రోడ్డు ప్రమాదంలో మరణించిన బస్సు అటెండర్ శ్రీ ప్రసాదు కుటుంబానికి ఆర్థిక సాయం కింద రూ.5 లక్షల పరిహారాన్ని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి శ్రీ పేర్ని నాని మంజూరు చేశారు. శ్రీ పేర్ని నాని గారు ఇచ్చిన ఆదేశాల మేరకు పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్థసారథి, కృష్ణా రీజనల్ మేనేజర్ శ్రీ నాగేంద్ర ప్రసాద్ కలిసి పెనమలూరులోని ప్రసాదు కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని భార్య శ్రీమతి లక్ష్మీతులసికి రూ.5 లక్షల చెక్కును, జనవరి 31 న అందజేశారు. శ్రీ పార్థ సారథి మాట్లాడుతూ కుటుంబంలో ఒక వ్యక్తిలేని లోటు భర్తీ చేయలేనిదని, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం. శ్రీ నాగేంద్రప్రసాద్‌తో పాటు విజయవాడ డిపో మేనేజర్ శ్రీ సి.ఎస్.శివరాం, డిపో అధికారులు పాల్గొన్నారు.

**నిజాయితీ**

ఓ ప్రయాణికురాలు మరచిపోయిన హ్యాండ్ బ్యాగ్ ను భద్రంగా అందజేసి పలమనేరు డిపో సిబ్బంది తమ నిజాయితీ చాటుకున్నారు. అప్పినపల్లె గ్రామానికి చెందిన శిరీష అనే ప్రయాణికురాలు ఫిబ్రవరి 16న పలమనేరు వెళ్తూ సీటులో బ్యాగ్ మరచిపోయి దిగి వెళ్ళిపోయింది. కండక్టర్ శ్రీ వి.ఎం.ఎం.రెడ్డి, ప్రయాణికులకు టిక్కెట్లు జారీ చేస్తుండగా హ్యాండ్ బ్యాగ్ సీటులో పడి ఉండడం గమనించి డ్రైవర్ శ్రీ గోవిందరాజులు కు తెలియజేసి దాన్ని భద్రపరిచారు. పలమనేరు బస్టాండుకు బస్సు చేరుకున్న తరువాత డ్రైవరు కండక్టర్లిద్దరూ అధికారులకు విషయం తెలియజేసి డిపో మేనేజర్ శ్రీ రామకృష్ణకు బ్యాగ్ ను అందజేశారు. సదరు ప్రయాణికురాలి భర్త బస్ స్టాండు అధికారులను సంప్రదించి ఆధారాలు చూపడంతో డిపో మేనేజర్ శ్రీ రామకృష్ణ, హ్యాండ్ బ్యాగ్‌ను పోగొట్టుకున్న ఆ



వ్యక్తికి డ్రైవరు, కండక్టర్ల సమక్షంలో భద్రంగా అందజేశారు. హ్యాండ్ బ్యాగ్‌లో రూ.లక్ష విలువైన బంగారు ఆభరణాలు ఉన్నవి. నిజాయితీగా హ్యాండ్ బ్యాగ్‌ను అందజేసిన డ్రైవర్ కండక్టర్లను డిపో మేనేజర్ ప్రత్యేకంగా అభినందించారు.



డ్యూటీలో ఉండగా గుండెపోటుకు గురై బస్సుని పక్కకుఆపి 76మంది ప్రయాణీకులను సురక్షితంగా కాపాడి సీటులోనే మరణించిన గిద్దలూరు డిపో డ్రైవర్ శ్రీ వై.గురవయ్య త్యాగాన్ని కొనియాడుతూ వి.ఐ.టి. అమరావతి సంస్థ జనవరి 26 గణతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులకు 25,000 నగదు పారితోషికం అందించింది. డ్రైవర్ ఎ.గురవయ్య గిద్దలూరు సర్వీసు చేస్తుండగా లింగాపురం వద్ద ఈ ఘటన సంభవించింది. ప్రయాణీకుల భద్రత పట్ల అంకితభావం ప్రదర్శించి తన నిబద్ధతను చాటిచెప్పినందుకు అతని కుటుంబ సభ్యులను సత్కరించి ప్రకాశం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికలను, నగదు బహుమతి అందజేశారు.

జనవరి 26, 71వ గణతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు పోలీస్ పెరేడ్స్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా విలీనం చేసిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిగారికి ధన్యవాదములు తెలుపుతూ పల్లెవెలుగు బస్సును శకటంగా మార్చి ప్రదర్శించడం జరిగింది. గుంటూరు జిల్లా కలెక్టర్‌గారి ఆదేశానుసారం ఈ గణతంత్రదినోత్సవ వేడుకల్లో ఆర్టీసీ శకటం ప్రదర్శించడం గర్వించదగ్గ విషయం. ఈ ఘనత సాధించడంపట్ల సంస్థ ఎం.డి. శ్రీ మాదిరెడ్డి ప్రతాప్, ఐ.పి.ఎస్. ఆనందం వ్యక్తం చేశారు. గుంటూరు రీజనల్ మేనేజర్ శ్రీ రాఘవకుమార్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



# గుంటూరు రీజియన్‌లో రోడ్డు భద్రతా వారోత్సవాలు



జనవరి 21 నుండి 27 వరకు జరిగిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గుంటూరు రీజియన్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ శ్రీ ఐ.మీరా ప్రసాద్ పాల్గొన్నారు. శ్రీ మీరా ప్రసాద్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఆర్టీసీ, నేడు ప్రజా రవాణా శాఖగా మారి ప్రయాణికులకు మరింత సేవలందించే ప్రభుత్వ సంస్థగా మారడం సంతోషంగా ఉందన్నారు. ఆర్టీసీ అంటే ముందుగా భద్రత గుర్తుకు వస్తుందని, డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, పమాద రహిత సర్వీసు అందించడం గొప్ప విషయమన్నారు. ఎక్కువగా ప్రమాదాలు గమనిస్తే డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడడం, చెడు అలవాట్లకు బానిసవ్వడం వలన నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు క్రమశిక్షణతో డ్యూటీ చేస్తారని ,ఎప్పటికప్పుడు అధికారులు శిక్షణ, కౌన్సలింగ్ నిర్వహిస్తూ ఉంటారని తెలిపారు. దాని ఫలితంగా ప్రమాదాల శాతం తగ్గిందని డ్రైవర్లు పూర్తి ఏకాగ్రతతో డ్యూటీలు చేయాలన్నారు.

అనంతరం రీజనల్ మేనేజర్ శ్రీ రాఘవ కుమార్ మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా ఉద్యోగులు కష్టపడుతున్నారని, సంస్థ ప్రగతికి శ్రమిస్తున్నారన్నారు. ఆర్టీసీ సంస్థ ఇంధన పొదుపు, తక్కువ ప్రమాదాల రేటు తదితర అంశాలలో ఎన్నో అవార్డులు రివార్డులు గెలుచుకుందని తెలిపారు. ముఖ్యంగా డ్రైవర్లు రక్షణాత్మక డ్రైవింగ్ నైపుణ్యాలు పట్ల అవగాహన కల్పించుకోవాలని సూచించారు.లేకుంటే ప్రమాదాలు జరుగుతాయని వివరించారు. రహదారి భద్రత జీవితానికి రక్ష అనే నినాదంతో రోడ్డు భత్రతా వారోత్సవాలు నిర్వహించి ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలతో డ్రైవర్లలో చైతన్యం తీసుకొచ్చినట్లు ఆర్.ఎం. తెలిపారు.

దీనిలో భాగంగా మొదటి రోజు రోడ్డు భద్రతపై రీజియన్ డిపో స్థాయి రవాణా, న్యాయశాఖ, పోలీసు అధికారులతో అవగాహన సదస్సులు, రెండవ రోజు తరచూ ప్రమాదాలు చేస్తున్న డ్రైవర్లకు శిక్షణ ఇవ్వడం,మూడో రోజు భద్రతా ప్రమాణాల గుర్తించి ఉత్తమ మెయింటనెన్స్ సిబ్బందికి అభినందన కార్యక్రమం, నాల్గవ రోజు డ్రైవర్లకు మెడికల్ పరీక్షలు ,ఐదవ రోజు ప్రమాద డ్రైవర్లకు కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సలింగ్, ఆరవ రోజు రక్త దాన కార్యక్రమం, ఆఖరి రోజు ఉత్తమ ప్రమాద రహిత డ్రైవర్లకు అభినందన సభలు నిర్వహించినట్లు ఆర్.ఎం. శ్రీ రాఘవ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ సి.టి.ఎం శ్రీ ఎం.శ్రీనివాసరావు, డిప్యూటీ సి.ఎం.ఈ శ్రీ శరత్ బాబు, గుంటూరు డిపో మేనేజర్ శ్రీ మల్లిఖార్జున రెడ్డి, డిపో మేనేజర్ శ్రీమతి షర్మిల అశోక్, పర్సనల్ అధికారి శ్రీమతి మాలతి,ఉద్యోగులు డిపో అధికారులు పాల్గొన్నారు.

**ఉత్తమ డ్రైవర్లకు అవార్డులు :** ఈ సందర్భంగా జనవరి 27న నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో గుంటూరు రీజియన్ పరిధిలోని ప్రమాదరహిత డ్రైవర్లకు అవార్డులు అందజేశారు. అనంతరం ఆర్.ఎం. శ్రీ రాఘవకుమార్ మాట్లాడుతూ ప్రతిరోజూ డ్యూటీకి వెళ్ళే సమయంలో భద్రతాసూక్తి పాటించాలని డ్రైవింగ్ చేసే సమయంలో ఎటువంటి ఒత్తిళ్ళకు తావివ్వకుండా ప్రయాణీకులను సురక్షితంగా, సుఖమయంగా వారి గమ్యస్థానాలకు చేర్చవలసిన బాధ్యత డ్రైవర్లపై ఎంతో ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా డ్రైవర్లు చెడు అలవాట్లకు దూరంగా వుండి యోగా, ధ్యానం చేయడం ద్వారా ఒత్తిళ్ళను అధిగమించి డ్యూటీలు చేయాలని తెలిపారు.

ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ మలుపులవద్ద, ముఖ్యమైన కూడళ్ళవద్ద అతి తక్కువ వేగంతో బస్సును నడుపుతూ సురక్షిత డ్రైవింగ్ చేయాలన్నారు. డ్యూటీ సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని పూర్తి ఏకాగ్రతతో డ్యూటీ నిర్వహించాలని ఆర్.ఎం.సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సిహెచ్.అనూరాధ డిప్యూటీ సూపరింట్ ఆఫ్ పోలీస్ శ్రీ వి.రమణకుమార్, డిపో ఉద్యోగులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




**నవ్వుకుందాం**

తన ఇంట్లోకి చొరబడిన దొంగని చితక్కొట్టి రంగాయమ్మ పోలీసులను పిలిచింది. 'వెరీ గుడ్ ! మీ ధైర్యాన్ని మెచ్చుకుంటున్నాను. కానీ ఆ దొంగని మరీ అంతలా కొట్టకుండా ఉండాల్సింది' అంటూ పొగడ్తలతో పాటు నసిగాడు ఇన్‌స్పెక్టరు. 'అబ్బే నిజంగా అలా కొట్టాలనుకోలేదండీ! గేటు దూకి ఇంట్లోకి వస్తున్న మనిషి మా ఆయనే అనుకున్నాను. అందుకే చితకామతకా దంచేశాను' అన్నది రంగాయమ్మ.















**రిపబ్లిక్‌డే**
**అవార్డుల**
**దృశ్యమాలిక**

**రోడ్డు భద్రత**
**ఇంధన పొదుపు**
**మాసోత్సవాల**
**దృశ్యమాలిక**














## విలీనం తర్వాత ట్రెజరీ ద్వారా ప్రభుత్వ జీతాలు అందుకున్న సంస్థ ఉద్యోగులు

ఉద్యోగుల్ని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత ట్రెజరీ ద్వారా తొలి నెల జీతాలు ప్రభుత్వం ఫిబ్రవరి 1 న చెల్లించింది. దీనికి సంబంధించి రూ.600 కోట్లను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి నెలకు సంబంధించి ఉద్యోగుల జీతాలు రూ.260 కోట్లను ఫిబ్రవరి 1న వారివారి ఖాతాల్లో నేరుగా సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (సి.ఎఫ్.ఎం.ఎస్) ద్వారా నేరుగా జమ చేసింది. మిగిలిన నిధులు మరో రెండు నెలలకు సర్దుబాటు చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జీతాల చెల్లింపులో ఏ విధమైన సమస్య రాకుండా ముందుగానే నిధులు విడుదల చేసినట్లు రవాణా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి. కృష్ణ బాబు, ఐ.ఏ.ఎస్. ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రజా రవాణా శాఖగా ఏర్పాటైన తర్వాత జాప్యం లేకుండా జీతాలు చెల్లించడం పట్ల, తొలి ప్రభుత్వ వేతనం అందుకోవడం పట్ల అన్ని కార్మిక సంఘాలు, ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు.

**ప్రత్యేకం**

## మహా శివరాత్రికి ప్రత్యేక బస్సులు

ఫిబ్రవరి 21,మహా శివరాత్రిని పురస్కరించుకుని ఫిబ్రవరి 20 నుంచి 22 వ తేదీ వరకు గుంటూరు నుండి ప్రత్యేక సర్వీసులు నడిపినట్లు రీజనల్ మేనేజర్ శ్రీ రాఘవ కుమార్ తెలిపారు. గుంటూరు బస్టాండ్ ఆవరణలోని తిక్కన కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో ఆయన డిపో మేనేజర్లతో, అధికారులతో సమావేశం నిర్వహించారు. కోటప్ప కొండ శివాలయానికి చాలా ప్రాముఖ్యత ఉందని, మహాశివరాత్రి రోజున ప్రతి సంవత్సరం లక్షలాది భక్తులు విచ్చేస్తారని ఆయన పేర్కొన్నారు. కోటప్పకొండ తిరునాళ్ళకు సంబంధించి 6 బేస్ క్యాంపులు ఏర్పాటు చేశారు. ఒక్కో క్యాంపునకు ఒక సీనియర్ అధికారిని నియమించి భక్తులకు, ప్రయాణికులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

గుంటూరు రీజియన్ పరిధిలోని 13 డిపోల నుంచి 777 బస్సులను కోటప్పకొండ శివుని దర్శనం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. నర్సరావుపేట డిపో నుండి 260 బస్సులు, చిలకలూరిపేట నుండి 120, వినుకొండ నుండి 35 సర్వీసులను నడిపారు. అదే విధంగా మరో పుణ్య క్షేత్రమైన అమరావతికి గుంటూరు డిపో 1 నుండి 20, సత్తెనపల్లి డిపో నుండి 10, మంగళగిరి నుండి 4, గోవాడ బాల కోటేశ్వర స్వామి ఆలయానికి రేపల్లె, తెనాలి, పొన్నూరు, బాపట్ల డిపోల నుండి ప్రత్యేక సర్వీసులు, రీజియన్ పరిధిలోని అన్ని డిపోల నుండి శ్రీశైలం కు 78 సర్వీసులను నడిపినట్లు పేర్కొన్నారు.

కోటప్పకొండ పైన వీ.ఐ.పి. ల కోసం ప్రత్యేకంగా మినీ బస్సులు ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు అందుబాటులో ఉండేలా ఇతర రీజియన్ల నుండి కూడా ప్రత్యేక బస్సులు సిద్ధం చేసి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు ఆర్.ఎం. శ్రీ రాఘవ కుమార్ తెలిపారు. టిక్కెట్లు ఇచ్చేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేసి ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించిన్నట్లు తెలిపారు. ఈ సమయంలో సిబ్బంది మరింత కష్టపడి ప్రయాణికుల మెప్పు పొందేలా సేవలందించారని, సంస్థ ఆదాయం పెంచడంలో తమ వంతు కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.

**ప్రారంభోత్సవాలు**

## గుంటూరు పల్నాడు సెక్టార్ నుండి విజయవాడకు..



గుంటూరు డిపో ఎన్.టి.ఆర్. బస్టాండులోని పల్నాడు సెక్టార్ నుండి విజయవాడకు ఏర్పాటు చేసిన బస్సు సర్వీసులను తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ షేక్.మొహమ్మద్ ముస్తఫా ఫిబ్రవరి 7న జెండా ఊపి ప్రారంభించారు. గుంటూరు నుండి విజయవాడకు ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా వుండడం వలన రవాణా శాఖా మంత్రి శ్రీ పేర్ని నానితో చర్చించి ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా విజయవాడకు ప్రత్యేక సెక్టార్ ఏర్పాటుకు చొరవ తీసుకున్నామని శ్రీ ముస్తఫా వివరించారు. గుంటూరు రీజనల్ మేనేజర్‌తో ఈ విషయమై పలుసార్లు చర్చించి ప్రయాణీకుల కోసం ఈ సెక్టారు మార్పు చేసినట్లు ఆయన వివరించారు. అనంతరం రీజనల్ మేనేజర్ శ్రీ రాఘవకుమార్ మాట్లాడుతూ గుంటూరు బస్టాండులో ఏర్పాటు చేసిన పల్నాడు సెక్టార్ వలన ప్రయాణీకులకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం వలన అనేక ఇబ్బందులు ఏర్పడుతున్న నేపథ్యంలో పల్నాడు సెక్టార్‌ను విజయవాడ బస్టాండ్‌గా మార్చినట్లు ఆయన తెలిపారు. విజయవాడకు వెళ్లే ప్రయాణీకులు ఈ సెక్టారు నందు ఎక్కువ సమయం వేచి చూడకుండా బస్సులు నిర్ణీత సమయాల్లో అందుబాటులో ఉంటాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, డిపో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**నవ్వుకుందాం**



'నేను హెలికాప్టరుతో భయంకరమైన విన్యాసాలు చేస్తాను. అయినా కూడా కిమ్మనకుండా నా వెనకే కూర్చున్నవారికి 10లక్షల రూపాయలు' అని ప్రకటించాడు ఒక పైలెట్.

ఆ సవాలుకు సిద్ధపడిందో కుర్ర జంట. హెలికాప్టర్ ఎగిరింది. గిరగిరా గాల్లో గింగిరాలు తిరిగింది. అయినా వెనక సీట్లోంచి సౌండ్ లేదు. చివరికి పైలెట్‌కి విసుగుపుట్టి వాహనాన్ని నేల మీదికి దింపాడు. వెనక్కి తిరిగి చూస్తే భర్త ఒక్కడే ఉన్నాడు. 'అయ్యయ్యో... మీ ఆవిడేది!' అని కంగారుగా అడిగాడు పైలెట్.

'ఇందాకే పడిపోయింది. అరిస్తే... పందెం ఓడిపోతామని... అలాగే కూర్చుండిపోయాను' అని సమాధానమిచ్చాడు ఆ కుర్రాడు.

# ఏలూరు డిపోలో రోడ్డు భద్రతా వారోత్సవాలు



రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు సందర్భంగా ఏలూరు డిపో గ్యారేజి ఆవరణలో జనవరి 27 న ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఏలూరు డీ.ఐ.జీ. శ్రీ ఏ.ఎస్. ఖాన్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు కార్మికులని ప్రభుత్వంలో విలీనం చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఉద్యోగుల్ని విలీనం చేసిన తర్వాత మరింత బాధ్యత పెరిగిందని, మరింత శ్రమశిక్షణ, నిబద్ధతతో పని చేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీలో ప్రమాదాల నివారణకు మరింత అప్రమత్తంగా పనిచేయాలని, ఇందుకు గాను యాజమాన్య ప్రతినిధులు డ్రైవర్లకు అనుకూల వాతావరణం కల్పించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల్లో 24 శాతం ద్విచక్రవాహన చోదకుల నిర్లక్ష్యం కారణం గానే జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయని, తప్పు ఏ వాహనదారుడు చేసినా కూడా నిర్లక్ష్యం కారణంగా జీవితాలు చిన్నాభిన్నమౌతున్నాయన్నారు. కాబట్టి డ్రైవర్లు ఏకాగ్రతతో డ్యూటీ చేసి ప్రమాదాలు నివారించాలన్నారు. ఏ ప్రమాదము చేయకుండా 20 సంవత్సరాలు పైనే డ్యూటీ చేయడం అభినందనీయమని, మిగతా డ్రైవర్లు ప్రమాద రహిత డ్రైవర్‌లను ఆదర్శంగా తీసుకుని డ్యూటీ చేయాలన్నారు.

పశ్చిమ గోదావరి రీజనల్ మేనేజర్ శ్రీ ఎ.వీరయ్య చౌదరి మాట్లాడుతూ దేశంలోనే అతి తక్కువ ప్రమాదాలు నమోదు చేస్తున్న సంస్థగా ఇప్పటికే మన సంస్థ గుర్తింపు పొందిందని, పశ్చిమ రీజియన్ పరిధిలో గత మూడు నెలల్లో జరిగిన ప్రమాదాల్లో, మరణాలు నమోదు కాకపోవడం డ్రైవర్ల అంకితభావానికి నిదర్శనమన్నారు. రహదారి భద్రత పై డ్రైవర్లకు ఎప్పటికప్పుడు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. డ్రైవర్లను ప్రశాంత వాతావరణంలో విధులకు పంపుతున్న కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రీజియన్ పరిధిలో ప్రమాద రహిత డ్రైవర్లకు నగదు, ప్రశంసాపత్రాలు అందించి అతిధుల చేతుల మీదుగా సత్కరించారు. విజయవాడ జోన్ స్థాయిలో అవార్డులు పొందిన ప్రమాద రహిత డ్రైవర్లు శ్రీ బీ.వి.ఆర్.రావు, శ్రీ ఎం.బీ.రావు, శ్రీ టీ.డీ.చారి లను అభినందించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ శ్రీనివాసరావు, ఏలూరు డిపో మేనేజర్ శ్రీమతి సి.హెచ్. సునీత, వివిధ యూనియన్ల నాయకులు, డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పశ్చిమ గోదావరి రీజియన్‌లో భీమవరం డిపో నుండి శ్రీ ఈ.ఎల్.రావు, శ్రీ కే.ఆర్.బాబు, శ్రీ ఎం.ఎస్.రెడ్డి, ఏలూరు డిపో నుండి శ్రీ జె.ఎన్.వి.ఎన్.ప్రసాద్, శ్రీ జే.చల్లయ్య, శ్రీ ఎం.జి.వి.వి.ఎస్.నారాయణ, జంగారెడ్డి గూడెం డిపో నుండి శ్రీ బి.కే.రెడ్డి, శ్రీ ఎన్.ఆర్.కృష్ణ, శ్రీ ఎం.డి.అలీ, కొవ్వూరు డిపో నుండి శ్రీ పి.ఎన్.రావు, శ్రీ వి.డి.ఎస్.జీ.కే.రాజు, శ్రీ జే.డేవిడ్, నిడదవోలు డిపో నుండి శ్రీ పి.ఎస్.రావు, శ్రీ కే.గోపి, శ్రీ కే.దుర్గారావు, నరసాపురం డిపో నుండి శ్రీ పీ.ఎం.పతి, శ్రీ ఎన్.ఎస్.రాజు, శ్రీ కె.డేవిడ్, తణుకు డిపో నుండి శ్రీ సీ.హెచ్. శ్యాంసన్, శ్రీ ఎం.పీ.రావు, శ్రీ పీ.జీ.రాజు, తాడేపల్లి గూడెండిపో నుండి శ్రీ బీ.ఎస్.ఆర్.రాజు, శ్రీ బి.రాజు, శ్రీ పి.కాసురాజు అవార్డులు పొందారు.

# నెల్లూరు రీజియన్‌లో రోడ్డు భద్రతా వారోత్సవాలు



31వ రహదారి భద్రతా వారోత్సవాలు పురస్కరించుకొని నెల్లూరు జోనల్ శిక్షణా కళాశాలలో జనవరి 22న డ్రైవర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. జోన్ పరిధిలోని అన్ని డిపోల నుండి తరచూ ప్రమాదాలు చేస్తున్న 95 మంది డ్రైవర్లకు ప్రత్యేకంగా శిక్షణ ఏర్పాటు చేశారు. నెల్లూరు జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ కె.గోపినాథ్‌రెడ్డి ఈ శిక్షణా తరగతులకు ముఖ్య అతిధిగా విచ్చేసి డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. డ్రైవర్లు డ్యూటీకి వెళ్ళే ముందు భద్రతాసూక్తి తప్పనిసరిగా చదవాలని, పూర్తి ఏకాగ్రతతో డ్యూటీ చేయాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు సంకేతాలను అనుసరిస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని వివరించారు. ముఖ్యంగా డ్రైవర్లు నిర్లక్ష్యధోరణి ప్రదర్శించరాదని సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని వివరించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండడం వలన డ్రైవింగ్‌పై నియంత్రణ వుంటుందని, పూర్తి స్పృహతో విధులు నిర్వర్తించడం వలన ప్రమాదాలు సంభవించవని ఇ.డి. శ్రీ గోపినాథ్‌రెడ్డి తెలిపారు. అంతేకాకుండా డ్రైవర్లు ఆహారపు అలవాట్ల విషయంలోనూ, శుభ్రత విషయం లోనూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రవాణా శాఖ అధికారి శ్రీ ఎ.మాధవరావు మాట్లాడుతూ డ్రైవర్లు ముఖ్యమైన కూడళ్లలో, జంక్షన్లలో పరిమిత వేగంతో బస్సును నడపడం వలన కొంతమేర ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎస్.కె.కరీముల్లా, డిప్యూటీ సి.టి.ఎం. కుమారి డి.సామ్రాజ్యం, డిపో మేనేజర్, డిపో అధికారులు జోనల్ శిక్షణా కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు విశ్లేషణ

## జంక్షన్లలో జాగ్రత్త సుమా!




మన సంస్థ ఏ సంస్థలో లేనట్టుగా డ్రైవర్లకు శిక్షణ తరగతులు, ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు, డ్యూటీలకు వెళ్లేముందు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు, గ్యారేజిలలో కౌన్సెలింగ్ క్లాసులు ఇలా చాలా కార్యక్రమాలతో డ్రైవర్లలో చైతన్యం తీసుకొస్తున్నప్పటికీ ఎక్కడో ఒక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. సంస్థలో జరిగిన పెద్ద ప్రమాదాల గురించి ఆపరేషన్స్ విభాగం సహకారంతో డ్రైవర్లు చేసే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ ఎప్పటికప్పుడు వారిలో చైతన్యం తీసుకు రావడం కోసం, డ్రైవర్లు చేస్తున్న తప్పిదాలు తెలియజేస్తూ మన ఆర్టీసీ ప్రస్థానంలో ప్రమాదాల గురించి ప్రచురించడం జరుగుతుంది. డ్రైవరు సోదరులు జరిగే ప్రమాదాల గురించి తప్పకుండా తెలుసుకోవాలనేది అధికారుల ముఖ్య ఉద్దేశ్యం. కాబట్టి డ్రైవర్లు డ్యూటీలో ఉన్నప్పుడు అప్రమత్తతతో ఉంటే ప్రమాదాలు తగ్గే అవకాశం కలదు.

పీలేరు డిపోకు చెందిన రాయచోటి తిరుపతి ఎక్స్‌ప్రెస్ సర్వీసు డిశంబర్ 26 న ఘోర ప్రమాదానికి గురై ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. సుమారు మధ్యాహ్నం 3 గంటలకు ఈ ప్రమాదం సంభవించింది. డ్రైవరు నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు ప్రమాదం జరిగిన తీరుని బట్టి అర్ధమవుతుంది. ఈ ప్రమాదాన్ని విశ్లేషిస్తే అతి వేగం కారణంగా ప్రమాదం జరిగింది. పీలేరు నుండి బయలుదేరిన బస్సు రాయచోటి తిరుపతి రూట్లో, మహల్ క్రాస్ రోడ్ వద్ద మరో వాహనాన్ని ఓవర్ టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తన్న కారుని బలంగా ఢీ కొట్టడం వలన కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సులో ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.

ఈ ప్రమాదంలో డ్రైవరు గమనించవలసిన విషయం ఏంటంటే మరో వాహనాన్ని ఓవర్ టేక్ చేసేటప్పుడు ఎదురుగా ఏమైనా వాహనాలు వస్తున్నాయో లేదో చూడాలి. ఒకవేళ వస్తే ఎంత వేగంతో వస్తున్నాయో అవగాహనలోకి రావాలి, కానీ ఇక్కడ ఎదురుగా వస్తున్న కారు వేగాన్ని డ్రైవరు అంచనా వేయలేకపోవడం తప్పుగా తెలుస్తుంది. అంతే కాకుండా ఓ వాహనాన్ని దాటేటప్పుడు పరిమిత వేగంతో బస్సుని నడపాలి, కానీ మితిమీరిన వేగం వలన బస్సుని నియంత్రించడం కష్టమై, ప్రమాదం జరిగింది. ఫలితంగా తీవ్ర పరిణామం చోటుచేసుకున్నది. ఇంకొక ముఖ్యమైన విషయం ఏంటంటే కూడళ్ల వద్ద మలుపుల వద్ద ఓవర్ టేక్ చేయకపోవడం మంచిది. ఎందుకంటే ఎటు వైపు నుండి ఏ వాహనం వస్తుందో తెలియని పరిస్థితులు ఉత్పన్నమవ్వచ్చు. అకస్మాత్తుగా ప్రమాదం జరగవచ్చు కాబట్టి వీలైనంతవరకు క్రాస్ రోడ్లలో మరియు మలుపులలో ఓవర్ టేక్ చేయకూడదు.

డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, రోడ్డు స్థితిగతులకు అనుకూలంగా బస్సులు ఏకాగ్రతతో నడపడం వలన ప్రమాదాలు నివారించవచ్చు.

---

ప్రతిభ

## మాచర్ల డిపో మెకానిక్ కళా ప్రతిభ



గ్యారేజిలోని పనికిరాని వస్తువులతో అందమైన ఆకృతులు రూపొందిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు మాచర్ల డిపో మెకానిక్ శ్రీ ఏ.ఏడుకొండలు, ఇ.726292. గ్యారేజీ ఆవరణను పూల కుండీల ఆకృతితో అందంగా తీర్చి దిద్దడమే కాకుండా, ఉపయోగపడని బోల్టులు, ఇనప వస్తువులతో బస్సు, స్కూటర్, చక్రం, రోబో వంటి బొమ్మలను తయారుచేసారు. ఉద్యోగంలో చేరినప్పటి నుండి తనదైన ప్రతిభతో కళాకృతులను చేస్తూ డిపో మేనేజర్, తోటి ఉద్యోగుల ప్రశంసలు అందుకున్నారు.

విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ గిడుగు వెంకటేశ్వరరావు, ఫిబ్రవరి 8న మాచర్ల డిపోను సందర్శించినప్పుడు శ్రీ ఏడుకొండలు తయారు చేసిన వస్తువులను చూసి ప్రత్యేకంగా అభినందించారు. తన ప్రతిభతో గ్యారేజీ పరిసరాలను అందంగా మార్చడమే కాకుండా, తాను ఉపయోగించే పరికరాల కిట్టును అందంగా అమర్చుకున్నందుకు, తోటి ఉద్యోగులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పరచినందుకు మెచ్చుకున్నారు. ఇలాంటి వాతావరణం వలన ఉద్యోగులు ఉత్సాహంగా పని చేసేందుకు ఇష్టపడతారని ఈ సందర్భంగా ఈ.డి. శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారు.

## మన సిబ్బంది - వారి నిజాయితీ

ఓ ప్రయాణికుడు పోగొట్టుకున్న ఖరీదైన ఉంగరాన్ని నిజాయితీగా అందజేసి తిరువూరు డిపో కండక్టర్ శ్రీ ఎన్.బాలసుబ్రహ్మణ్యం, తన నిజాయితీ చాటుకున్నారు. జనవరి19న తిరువూరు నుంచి హైదరాబాద్ ప్రత్యేక సర్వీసు డ్యూటీ చేస్తుండగా సీటు కింద బంగారు ఉంగరం పడి ఉండడం గమనించి దాన్ని భద్రపరచి డ్యూటీ దిగిన అనంతరం నిజాయితీగా డిపో మేనేజర్ శ్రీ వేణుకు అందజేశారు. ఉంగరం పోగొట్టుకున్న సదరు ప్రయాణికుడు శ్రీ ఉదయ్ కిరణ్, డిపో మేనేజర్‌ని సంప్రదించి ఆధారాలు చూపడంతో ఆ ఉంగరాన్ని కండక్టర్ శ్రీ ఎన్.బాలసుబ్రహ్మణ్యం, ఎస్సై శ్రీ సుబ్రహ్మణ్యం సమక్షంలో, ఆ ప్రయాణికునికి డిపో మేనేజర్ భద్రంగా అందజేశారు. కండక్టర్ నిజాయితీని అధికారులు, కార్మికులు అభినందించారు.





ఓ ప్రయాణీకురాలు పోగొట్టుకున్న పర్సును భద్రంగా అందజేసి కోవెలకుంట్ల డిపో కండక్టరు శ్రీ జి.దానము, ఇ.406729 తన నిజాయితీ చాటుకున్నారు. జనవరి 8న కోవెలకుంట్ల – కర్నూలు డ్యూటీ చేస్తుండగా బేతంచర్లకు చెందిన ఓ ప్రయాణికురాలు సీటులో పర్సు వదిలి దిగిపోయింది. కండక్టరు శ్రీ దానము, కర్నూలు వద్ద బస్సు తనిఖీ చేయగా పర్సు కనపడడంతో దాన్ని భద్రపరచి, ఎ.టి.ఎం.కు సమాచారమిచ్చి దానిలోని వివరాల ఆధారంగా సదరు ప్రయాణీకురాలికి తెలియపరచడం జరిగింది. సంబంధిత ప్రయాణికురాలి భర్త కర్నూలు డిపో ఎ.టి.ఎం.గారిని సంప్రదించగా కండక్టరు సమక్షంలో పర్సును అతనికి భద్రంగా అందజేశారు. పర్సులో రూ.4000/– నగదు, విలువైన బ్యాంకు కార్డులు కలవు. నిజాయితీ చాటిన కండక్టరును అందరూ అభినందించారు.


విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ డైమండ్ జ్యూబ్లి స్టేడియంలో జనవరి 18 నుండి 20 వరకు జరిగిన 39వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్–2020లో హ్యామర్ త్రో విభాగంలో కాకినాడ డిపో డ్రైవరు శ్రీ ఎం.శ్రీనివాసరావు ఇ.601011 పాల్గొని ద్వితీయస్థానాన్ని సాధించారు. ఈ ఘనత సాధించినందుకు విజయనగరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ సి.రవికుమార్, కాకినాడ డిపోమేనేజర్ శ్రీ పి.భాస్కరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఆర్టీసీ ప్రస్థానం మరెన్నో అవార్డులు సాధించాలని కోరుకుంటోంది.



### ప్రతిభ




విజయవాడ రీజనల్ మేనేజర్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ (ఎఫ్) శ్రీ మేదర రామారావు, ఇ.360648, కుమారుడు చిరంజీవి పవన్‌తేజ్ అరుణాచల్ ప్రదేశ్‌లోని తేజ్ పూర్‌లో నిర్వహించిన ఏక్‌భారత్ శ్రేష్టభారత్ జాతీయ శిక్షణ శిబిరంలో పాల్గొని ఎన్.సీ.సీ. కేడర్‌లో శిక్షణ తీసుకోవడమే కాకుండా కర్ణాటకలోని బెల్గాంలో కొండలపై ట్రెక్కింగ్ చేసి లెఫ్టినెంట్ కల్నల్ ప్రశంసలు పొందారు. శ్రీ పవన్ తేజ్ నందిగామ కెవిఆర్ కళాశాలలో చదువుకున్నాడు. కళాశాల జూనియర్ అండర్ ఆఫీసర్‌గా అర్హత సాధించిన శ్రీ పవన్‌తేజ్‌ను విజయవాడ ఎన్.సి.సి.–17 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి శ్రీ పి.మధుసూదనరావు ఎన్.సీ.సీ మేజర్ శ్రీ త్యాగరాజ్, లెఫ్టినెంట్ అధికారి శ్రీ రజనీకాంత్ ప్రత్యేకంగా అభినందించారు. మరియు శ్రీ రామారావు కుమార్తె కుమారి సంధ్య జె.ఇ.ఇ. 2020 మెయిన్స్ ఎంట్రెన్స్‌లో జాతీయస్థాయిలో ప్రతిభకనబరిచి 90.01 స్కోర్ సాధించింది. ప్రస్తుతం కుమారి సంధ్య, నందిగామలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. చదువులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆర్టీసీ ప్రస్థానం కోరుకుంటున్నది.



### నవ్వుకుందాం




**పేషంట్ :** తలనొప్పి, ఒళ్ళనొప్పి, కళ్ళు మంటలు, ఊపిరిసరిగా అందకపోవడం, నిద్ర సరిగా పట్టకపోవడం ఊరికే మనసు పాడవడం, చిరాకు రావడం ఇవన్నీ చూస్తుంటే నాకు కరోనా వైరస్ వచ్చిందని భయంగా వుంది డాక్టర్.

**డాక్టర్ :** ఖంగారు పడకయ్యా పెళ్ళయిన మగాళ్ళకి రోజూ ఈ లక్షణాలు కనబడతాయి.

## కాకినాడ ప్యాసింజర్ సర్వీసులో ప్రయాణించిన సంస్థ ఎం.డి.

ఓ సాధారణ ప్రయాణికుడిలా ప్యాసింజర్ బస్సు సర్వీసులో సంస్థ ఎం.డి. శ్రీ మాదిరెడ్డి ప్రతాప్, ఐ.పి.యస్. ప్రయాణించారు. ఎం.డి. స్థాయిలో ఉండి కూడా ఆర్భాటాలకు పోకుండా ప్రయాణం కొనసాగించి ప్రయాణీకులతో స్వయంగా మాట్లాడి ఏ.పి.యస్. ఆర్.టి.సి. అందిస్తున్న సేవలగురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు.



కాకినాడ నుండి రాజమండ్రి వెళుతున్న పల్లెవెలుగు బస్సు సర్వీసులో ప్రయాణించి సిబ్బంది ప్రవర్తనా తీరు, బస్సు సమయపాలన డ్రైవర్ డ్రైవింగ్ గురించి విద్యార్థుల, ప్రయాణీకుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. మెరుగైన సేవలందించేందుకు ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటామని తెలియజేశారు. అనంతరం కాకినాడ, సామర్లకోట బస్టాండ్లను తనిఖీ చేసి ప్లాట్‌ఫామ్‌ల నిర్వహణ, మంచినీరు, టాయిలెట్లు, బస్టాండు పరిసరాలు తదితర వాటిని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.



కాకినాడలో సిటీ సర్వీసులు ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నట్లు వివరించారు. ప్రయాణీకుల అవసరాలు తెలుసుకునేందుకే తాను స్వయంగా ప్రయాణించినట్లు ఎం.డి. తెలిపారు. కాంప్లెక్స్‌లను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రయాణీకులకు మెరుగైన వసతులు కల్పించాలని, విద్యార్థులకు బస్‌పాస్‌లు అందించడంలో జాప్యం చేయరాదని సూచించారు.

సంస్థ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు త్వరలో అమలవుతాయన్నారు. ప్రతీ ఒక్కరూ "సంస్థ నాది", అనే భావంతో పని చేసి లాభాల బాట పట్టించి ప్రభుత్వం మన మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేలా కృషి చేయాలన్నారు. ఈ పర్యటనలో ఎం.డి. గారితోపాటు తూర్పు గోదావరి రీజనల్ మేనేజర్ శ్రీ ఆర్.వి.ఎస్. నాగేశ్వరరావు, కాకినాడ డిపో మేనేజర్ శ్రీ భాస్కరరావు, డిపో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## విద్యాధరపురం ఆసుపత్రి లో అరుదైన శస్త్ర చికిత్స చేసిన వైద్యులు

విద్యాధరపురం కేంద్ర వైద్యశాలలోని వైద్యుల బృందం సంస్థ ఉద్యోగి భార్య కడుపులో ఉన్న నాలుగున్నర కిలోల కణతిని తొలగించి విజయవంతంగా శస్త్ర చికిత్స చేసారని చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీ అప్పారావు తెలిపారు. కొంతకాలంగా ఉదరం నొప్పితో బాధపడుతుండడంతో కేంద్ర వైద్యశాలకు పరీక్షల నిమిత్తం తన భార్యను తీసుకురాగా వైద్యులు స్కానింగులో కణతి గుర్తించి వెంటనే చికిత్స చేసారని సంస్థ ఉద్యోగి తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రిలలో వైద్యం చేయించలేని పరిస్థితి తనదని, సంస్థ ఆసుపత్రి సి.ఎం.ఓ. శ్రీ అప్పారావు చాలా శ్రద్ధ తీసుకుని, ఆయన పర్యవేక్షణలో ఆపరేషన్ చేసారని తెలిపారు. డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ శ్వేతా శిల్ప బృందం ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్టు శ్రీ అప్పారావు తెలిపారు. విజయవంతంగా ఈ ఆపరేషన్ పూర్తి చేయడం పట్ల ఆయన ఆనందం వ్యక్తపరిచారు.



## వినుకొండ డిపో సిబ్బంది నిజాయితీ

ఓ ప్రయాణికుడు పోగొట్టుకున్న విలువైన బంగారు ఆభరణాలు భద్రంగా అందజేసి వినుకొండ డిపో సిబ్బంది తమ నిజాయితీ చాటుకున్నారు. ఫిబ్రవరి 8న విజయవాడ నుండి వినుకొండ వెళ్తూ సత్యనారాయణ అనే ప్రయాణికుడు పొరపాటున తన బ్యాగ్ సీటు వద్ద మరిచిపోయి గుంటూరులో దిగి వెళ్లిపోయారు. అనంతరం బ్యాగ్ పోగొట్టుకున్న విషయం గమనించి వినుకొండ డిపో మేనేజర్ శ్రీ హనుమంతరావుకు తెలియజేశారు. వెంటనే స్పందించిన డి.ఎం. ఆ ప్రయాణికుడు చెప్పిన టికెట్ వివరాల ఆధారంగా బస్సుని గుర్తించి డ్రైవర్ శ్రీ ఎస్.కే. భాషాకు సమాచారమిచ్చి బ్యాగును భద్రపరచమని సూచించారు. బస్సు వినుకొండ చేరుకున్న అనంతరం ఆ బ్యాగ్‌ను డ్రైవరు భాషా భద్రంగా డిపో మేనేజర్‌కు అందజేశారు. సదరు ప్రయాణికుడిని డిపో మేనేజర్ పిలిపించి డ్రైవర్ సమక్షంలో భద్రంగా అందజేశారు. బ్యాగ్‌లో విలువైన బంగారు వస్తువులు, బ్యాంకు కార్డులు ఉన్నవి. వెంటనే స్పందించిన డిపో మేనేజర్‌కు, డ్రైవరుకు ఈ సందర్భంగా ఆ ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యం సేవించి విధులకు హాజరైన సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులు



30mg/100ml కు మించి మద్యం సేవించి డ్యూటీలకు హాజరైన సిబ్బందికి విద్యాధరపురం శిక్షణా కళాశాలలో ఫిబ్రవరి 7న ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి 70 మంది ఉద్యోగులు వివిధ డిపోల నుండి హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమానికి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అడ్మిన్ శ్రీ ఏ కోటేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.

ఇ.డి.(ఏ) శ్రీ కోటేశ్వర రావు మాట్లాడుతూ సిబ్బంది చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ముఖ్యంగా డ్రైవర్లు డ్యూటీలో మద్యం సేవించడం వలన ప్రయాణికుల భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. మనల్ని నమ్మి వచ్చే ప్రయాణికుల్ని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చవలసిన బాధ్యత మన మీద ఉన్నప్పుడు, తప్పు చేస్తే ఎలా అని ప్రశ్నించారు.? చెడు అలవాట్ల వలన ఉద్యోగం పోయే పరిస్థితులు ఉత్పన్నమవుతాయని, బాధ్యత రాహిత్యం తగదని సూచించారు. సిబ్బంది అలవాట్లు మార్చుకోవాలని, ఆరోగ్య నియమాలు పాటిస్తూ డ్యూటీ చేయడం శ్రేయస్కరమన్నారు. మద్యం సేవించడం వలన నియంత్రణ కోల్పోతామని కాబట్టి ఈ రోజు నుండే ఈ అలవాటుకి దూరంగా ఉంటానని అందరూ ప్రమాణం చేయాలని తెలిపి సిబ్బంది చేత మద్యం జోలికి వెళ్ళమని ప్రమాణం చేయించారు.

అనంతరం మద్యం సేవించడం వలన వచ్చే అనారోగ్య సమస్యల గురించి విజయవాడ, విద్యాధరపురం కేంద్ర వైద్యశాల వైద్యురాలు డాక్టర్ అమృతవల్లి, సిబ్బందికి వివరించారు. చెడు అలవాట్ల వలన ఆరోగ్యం దెబ్బతిని లివర్, గుండె జబ్బులు త్వరగా వస్తాయని, పూర్తిగా మానేయడం ఆరోగ్యానికి మంచిదని తెలిపారు. ఆల్కహోలిక్ ఎనానిమస్ అనే స్వచ్ఛంద సంస్థ సభ్యులు శ్రీ ఎం.జి.రావు మాట్లాడుతూ మద్యపానం ఓ వ్యసనమని దాని వలన దుష్పరిణామాలు ఏర్పడతాయని, ఆ అలవాటు ఎలా కంట్రోల్ చేసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారీస్ సభ్యురాలు సిస్టర్ సింధు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ శ్రీధర్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రయాణీకుల ఫిర్యాదులు - విశ్లేషణ**

## బస్టాండులోకి వెళదాం - ప్రయాణికుల నమ్మకాన్ని నిలబెడదాం

మదనపల్లి -2 డిపోకి చెందిన బస్సులు శ్రీకాళహస్తి బస్ స్టాండ్‌కి వెళ్లకుండా, డ్రైవర్లు బైపాస్ మీదుగా వెళ్లిపోతున్నారని, బస్టాండ్‌కి వెళ్ళాలి కదయ్యా? అని ప్రశ్నించితే మీ సిబ్బంది చాలా దురుసుగా సమాధానం ఇస్తున్నారని తెలుపుతూ అసౌకర్యానికి గురైన ఓ ప్రయాణికుడు పంపిన ఫిర్యాదు ఇది.

ఈ ఫిర్యాదు కేవలం ఆ డిపోకు మాత్రమే సంబంధించినది కాదు, అన్ని రీజియన్లలో బైపాస్ మీదుగా వెళ్లే బస్సులకు సంబంధించినది. ఈ విధమైన ఫిర్యాదులు రోజూ ప్రధాన కేంద్ర ఫిర్యాదుల కార్యాలయానికి చాలానే అందుతున్నాయి. మన డ్రైవర్లు, కండక్టర్లు ముఖ్యంగా ఓ విషయం గుర్తించుకోవాలి. బస్టాండ్‌కి బస్సులు ఖచ్చితంగా వస్తాయనేది ప్రయాణికుల నమ్మకం. బస్టాండుకే వెళ్లకపోతే ఇంకెందుకు.? మన బస్సుల కోసమే బస్టాండులలో ఆర్.టి.సి. ప్రయాణికులు ఎదురు చూస్తూ ఉంటారు. బస్సులు బస్టాండుకు తప్పనిసరిగా వెళ్ళాలి కదా! హైవేలపై వెళ్లే చాలా మంది డ్రైవర్లు రాత్రి వేళల్లో, బస్టాండ్లను టచ్ చేయకుండానే వెళ్లి పోతున్నారనేది కూడా ఫిర్యాదు.

ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండే ముఖ్య మైన ఊర్లకు బైపాస్ ద్వారా వాహనాలు దారి మళ్ళుతాయి. కానీ అది కొన్ని చోట్ల కొన్ని బస్సులకు మాత్రమే మినహాయింపు. ఎలాంటి సమస్య ఎదురైనా కానీ, ఎంత ఆలస్యమైనా కానీ డ్రైవర్లు బస్టాండ్‌కు వెళ్ళాలి. ప్రయాణికుల కోసమే మన సర్వీసులు ఉన్నవి. ప్రయాణికులు మనకు ఆధారం. అలాంటప్పుడు మన బస్సులు బస్టాండ్‌కి వెళ్లకపోతే ఇంక మన సంస్థ మీద ప్రయాణికులకు ఏం నమ్మకం ఉంటుంది? ఏవో కొన్ని పరిగణింపబడిన కారణాల దృష్ట్యా సంస్థ అధికారికంగా నిర్ణయించిన కొన్ని రూట్లు మినహాయిస్తే మిగిలిన రూట్లలో ప్రయాణించే బస్సులు ఖచ్చితంగా బస్టాండ్‌కు వెళ్ళాలి. డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అది ఖచ్చితంగా తప్పే.

ఏ కారణం చేతనో దూర ప్రాంతాలకు ప్రయాణం సాగించే వాళ్ళు ఆలస్యమైతే దగ్గరలోని బస్టాండ్ చేరుకొని బస్సు కోసం ఎదురు చూస్తూ ఉండవచ్చు, అనుకోని కారణాల దృష్ట్యా మార్గమధ్యంలో చిక్కుకుని బస్ స్టాండ్లను ఆశ్రయించే వాళ్ళూ ఉండొచ్చు, రాత్రి వేళల్లో "వేరే వాహనం అంత క్షేమంకాదు, బస్సులో మాత్రమే వెళదాం "అని ఎదురు చూసే వాళ్ళూ ఉండవచ్చు, లేదా ఆ బస్సుకోసమే ఎంత ఆలస్యమైనా వేచి ఉండే ప్రయాణికులు ఉండొచ్చు కాబట్టి బైపాస్ రూట్లలో వెళ్లే బస్సు డ్రైవర్లు ప్రయాణికుల గురించి ఆలోచించి బస్టాండుకు వెళ్ళాలి.

ఈ విషయాలన్నీ డ్రైవర్లకు తెలిసినవే అయినా నిర్లక్ష్య ధోరణి ఉండకూడదనేది ముఖ్య ఉద్దేశ్యం. మనస్ఫూర్తిగా,నిజాయితీగా డ్యూటీ చేస్తే అభిమానించే ప్రయాణికులు ఎప్పుడూ ఉంటారు. బస్ స్టాండ్లలో వేచి ఉండే ఏ ఒక్క ప్రయాణికుడ్ని విడిచి పెట్టకుండా డ్యూటీ చేయడం సిబ్బంది కర్తవ్యం. దయచేసి గమనించగలరు.

**బస్టాండుకు వెళదాం.. ప్రయాణీకుల నమ్మకాన్ని నిలబెడదాం..**

నూజివీడు డిపో డ్రైవర్ శ్రీ డి.ప్రకాష్ ఫిబ్రవరి 17న మచిలీపట్నం నైట్ సర్వీసు డ్యూటీ చేస్తుండగా అకస్మాత్తుగా గుండెనొప్పి రావడంతో సీతారామపురం వద్ద బస్సు పక్కకు ఆపి అంకితభావంతో సుమారు 45 ప్రయాణీకుల ప్రాణాలు కాపాడారు. వెంటనే 108కి, 100కి కండక్టర్ శ్రీకృష్ణకుమార్ ఫోన్ చేసి సమాచారం అందించి దగ్గరలోని హాస్పిటల్‌కు తరలించారు.

## రీజనల్ సేఫ్టీ డ్రైవింగ్ ఇన్ స్పెక్టర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం





విద్యాధరపురం శిక్షణా కళాశాలలో జనవరి 27 నుండి 31 వరకు రీజనల్ సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్లకు(RSDI) ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ తరగతులకు వివిధ డిపోల నుండి 45 మంది హాజరయ్యారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇంజనీరింగ్) శ్రీ పి.కృష్ణ మోహన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ కె.ఎస్. బ్రహ్మానంద రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని డ్రైవింగ్ జాగ్రత్తలు , ప్రమాదాల నివారణ వంటి ముఖ్యమైన అంశాలపై పలు సూచనలు చేశారు.

ఇ.డి. (ఇ) శ్రీ కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇంధనపొదుపు ఆవశ్యకత, కే.ఎం.పి.ఎల్. గురించి, RSDI ల బాధ్యతలు, కె.ఎం.పి.ఎల్. పెంచడంలో డ్రైవర్లను ఎలా కౌన్సెలింగ్ చేయాలి తదితర అంశాలను వివరించారు. ఇ.డి.(ఓ) శ్రీ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్ల పద్ధతులు, అలవాట్లు, నడవడికను బట్టి గ్రూపులుగా విడగొట్టి కౌన్సెలింగ్ చేయడం ద్వారా మంచి ఫలితాలొస్తాయని తెలిపారు. అందరూ ఓ టీమ్‌గా కష్టపడి, డ్రైవర్లను చైతన్యపరిచి కె.ఎం.పి.ఎల్. పెంచడంలో కృషి చేయాలన్నారు. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వేగం కన్నా క్షేమం మిన్న అని తెలియజేశారు. అనంతరం చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీ చిట్టిబాబు మాట్లాడుతూ RSDI లు, డ్రైవర్లలో మార్పు తీసుకొచ్చేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. డ్రైవర్లు ఎల్లప్పుడూ ఎడమ వైపునే బస్సు నడపాలని, వంతెనల మీద, మలుపుల వద్ద పరిమిత వేగంతో వెళ్లాలని తెలిపారు. సీనియర్ డ్రైవరైనా, జూనియర్ డ్రైవరైనా వేగం విషయంలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణికుల క్షేమం ముఖ్యమని తెలిపారు. చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ విజయ రత్నం మాట్లాడుతూ సంస్థ ఆర్థికంగా బలపడాలంటే కె.ఎం.పి.ఎల్. చాలా ప్రధానమని వేగాన్ని బట్టి గేర్లు ఎలా మ్యాచ్ చేసుకోవాలో వివరించారు. యాక్సిడెంట్లు నివారించడం లోను, కె.ఎం.పి.ఎల్. పెంచడంలోనూ RSDI ల పాత్ర ని వివరించి మెళుకువలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సి.ఎం.ఈ.(ఎం) శ్రీ జి.నాగేశ్వరరావు , ఏ.ఎం.ఈ. (ఎం) శ్రీ మధు, ట్రాన్స్ పోర్ట్ అకాడమి ప్రిన్సిపాల్ శ్రీ శ్రీధర్ ,శిక్షణా కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ డిపోలో రోడ్డు భద్రతా వారోత్సవాలు



విజయవాడ డిపోలో రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. జనవరి 27న జరిగిన ఈ కార్యక్రమానికి ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ కమిషనర్ శ్రీ వెంకటేశ్వర రావు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ షేక్.హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రయాణికుల్ని సురక్షితంగా గమ్య స్థానాలు చేర్చడంలో ఆర్టీసీ ఉన్నత స్థానంలో ఉందని, డ్రైవర్లు క్రమశిక్షణతో సంస్థను ముందుకు నడుపుతున్నారని శ్రీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. భద్రతకు పెద్ద పీట వేసి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సంస్థ అహర్నిశలు శ్రమిస్తుందన్నారు. ప్రయాణ సమయంలో సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు అభినందనీయమన్నారు. అధికారులు, ఉద్యోగుల సమిష్టి కృషితో రోడ్డు ప్రమాదాలు నియంత్రణ జరుగుతుందన్నారు. సంస్థ మరో అడుగు ముందుకు వేసి జీరో యాక్సిడెంట్ల నమోదు లక్ష్యంగా సాగుతుందన్నారు. శ్రీ షేక్ హుస్సేన్ మాట్లాడుతూ సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ పెట్టింది పేరని కొనియాడారు.

ఈ సందర్భంగా కృష్ణా రీజియన్‌లో అత్యంత ప్రతిభ కనబరచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన శ్రీ కె.వెంకటేశ్వరరావు, జగ్గయ్యపేట డిపో, శ్రీ ఎం.సుబ్రహ్మణ్యం, మచిలీపట్నం డిపో, శ్రీ ఎం.నాగేశ్వరరావు, విజయవాడ డిపో ప్రమాద రహిత డ్రైవర్లులను అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్.ఈ.ఈ.డి.యూ. డైరెక్టర్ శ్రీ ఎం.వాసు, చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ సుధాకర్, శ్రీ జీవన్, డిప్యూటీ సిటిఎం శ్రీ సత్యనారాయణ, శ్రీ ఎ.జాన్ సుకుమార్, శ్రీ జి.ఎస్.ఆర్.కె. మూర్తి, విజయవాడ డిపో మేనేజర్ శ్రీ శివరామ్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో యాప్ ఆవిష్కరణ దృశ్యమాలిక...


















## బెస్ట్ స్మార్ట్ మొబిలిటీ అవార్డుల్లో వెహికల్ ట్రాకింగ్ & ప్యాసింజర్ సిస్టమ్‌కు ప్రథమ బహుమతి పొందిన ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.









# ఇంధన పొదుపు

# రోడ్డు భద్రత అవార్డుల దృశ్యమాలిక










Printed and published by Sri Madireddy Pratap, IPS, VC & MD on behalf of APSRTC, RTC HOUSE, PNBS, VIJAYAWADA - 520 013
Chief Editor : Sri P.V. Swarupananda Reddy, Chief Manager (Personnel) & Board Secretary, Editor : J. Ganapathi Rao, PRO Ph : 91009 48654,
e-mail : proapsrtc@gmail.com, Printed at M/s Prajasakti Printers & Publishers Pvt., Ltd., Krishna Nagar, Tadepalli (M), Guntur Dist.